TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :09 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.03.08.2025 పేజీలు : 8, వెల:రూ.1.00

## క్యాబినెట్ ఎజెండా కాళేశ్వరమే

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 'కాళేశ్వర'మే ఏకైక ఎజెండాగా సోమవారం రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. ఆ ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన విషయం విదితమే. 700 పేజీలతో ఉన్న ఈ రిపోర్టులోని ముఖ్యాంశాలతో సారాంశాన్ని రూపొందించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకోసం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆ సారాంశాన్ని సోమవారం క్యాబినెట్ ముందు ఉంచనున్నారు. దానిపై చర్చించి, ఒక నిర్ణయానికి వచ్చేందుకు వీలుగా మంత్రివర్గాన్ని అత్యవసరంగా సమావేశపరుస్తున్నారు. దీంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అమలుపై కూడా చర్చించనున్నప్పటికీ కాళేశ్వరంపైన్నే ప్రధానంగా దృష్టి సారించనున్నారు.

ఇక బీసీ బిల్లుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వీలుగా మంగళవారం ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. వారితోపాటు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మెన్లు హస్తినకు పయనం కానున్నారు. వరసగా మూడు రోజులపాటు (ఈనెల 7 వరకు) వారు అక్కడ మకాం వేయనున్నారు. తద్వారా కాంగ్రెస్ తరపున ఢిల్లీలో బలప్రదర్శన చేయాలని సీఎం యోచిస్తున్నారు. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచన మేరకు రేవంత్ తమ పర్యటనలో భాగంగా ఈనెల 5న ఇండియా బ్లాక్‌లోని అన్ని పార్టీలను కలిసి బీసీ రిజర్వేషన్ల అంశాన్ని, తెలంగాణలో తమ ప్రభుత్వం కులగణన చేపట్టిన తీరు తెన్నులను వివరిస్తారు. 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహిస్తారు. 7న ఆయన రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిసి వినతిపత్రం సమర్పిస్తారని అధికార పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే రాష్ట్రపతి అపాయింట్‌మెంట్




ఖరారు కావాల్సి ఉందని ఆయా వర్గాలు పేర్కొన్నాయి. మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజైన మంగళవారమే రాష్ట్రపతిని కలవాలని సీఎం భావించినప్పటికీ ఆమెను కలిసిన తర్వాత ధర్నా చేస్తే బాగోదనే ఉద్దేశంతో%ో% ఆ కార్యక్రమాన్ని 7కు వాయిదా వేసుకున్నారు. ఢిల్లీలో ఈ రకంగా హడావుడి చేయటం ద్వారా బీసీ రిజర్వేషన్లపై కేంద్రాన్ని ఇరకాటంలో పెట్టాలని సీఎం భావిస్తున్నారు. తద్వారా ఈ విషయంలో తమ ప్రభుత్వాన్ని ఛాంపియన్ చేయాలన్నది ఆయన వ్యూహంగా కనబడుతున్నది. వాస్తవానికి ప్రతీ పదిహేను రోజులకోసారి క్యాబినెట్‌ను సమావేశపరుస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ క్రమంలో గత నెల 28న మంత్రివర్గం సమావేశమైంది. అయితే పదిహేను రోజులు కాకముందే సోమవారం క్యాబినెట్ అత్యవసరంగా భేటీ కానుండటం గమనార్హం.

## 50 సార్లు ఢిల్లీకి వెళ్లి ఏం సాధించారు?

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఢిల్లీకి 50 సార్లు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఏం సాధించారు? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం ఢిల్లీ పర్యట నలతో నయాపైసా ప్రయోజనం కలగ లేదని తెలిపారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి ఫైల్స్‌తో కాకుండా ఫ్లైట్ బుకింగ్స్‌తో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ, నరేంద్ర మోడీ, చంద్రబాబుల ముద్దుల బానిసగా తెలంగాణ ప్రయోజనాలను రేవంత్ తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. పాలించే ముఖ్యమంత్రి కావాలి కాని, ఢిల్లీకి విహార యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం అవసరం లేదన్నారు. ముగ్గురు యజమా నుల ముద్దుల బానిస అయిన రేవంత్ రెడ్డి తన మొదటి బాస్ రాహుల్ గాంధీకి నోట్ల కట్టల మూటలు మోస్తూ పదవిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. రెండో యజమాని మోడీకి సన్నిహితులైన వ్యాపారవేత్తలకు తెలంగాణ



రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి కేసుల నుంచి తప్పించుకుం టున్నారని తెలిపారు. మన అన్నదాతల కడుపు కొట్టి తెలంగాణ జల సంపదను తన మూడో యజమాని చంద్రబాబుకు దోచి పెడుతున్నారన్నారని చెప్పారు. ఢిల్లీ యాత్రలతో రాష్ట్రానికి సాధించింది ఏమి టో దమ్ముంటే రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడు దల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఒక్క కొత్త ప్రాజెక్టుకు అనుమతులు కాని, అదనంగా కేంద్రం నుంచి నిధులు, రాష్ట్రం కోసం ఓ ప్యాకేజీ అయినా సాధించారా అని ప్రశ్నించారు. బనకచర్లతో వ్యవసా య రంగం పెను సంక్షోభంలోకి కూరుకు పోతుందని తెలంగాణ తల్లిడిల్లుతుంటే రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబుకు వ్యతి రేకంగా పల్లెత్తు మాట కూడా మాట్లాడడం లేదని తప్పుపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకపోవడంతో సాగు నీళ్లు రాక రైతన్నలు ఇబ్బందులు పడు తుంటే సీఎంకు సోయి లేదన్నారు. హామీ లు అమలు చేయని రేవంత్ రెడ్డి తెలంగా ణకు తెచ్చింది. శుష్కప్రియాలు..శూన్య హస్తాలే అని కేటీఆర్ విమర్శించారు.

## బనకచర్లకు తెలంగాణ వ్యతిరేకం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్ని రకాలుగా ఈప్రాజెక్టు సమర్థనీయం కాదన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ బనకచర్లపై ఏపీ మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యలను ఖండించారు. కేంద్ర పర్యావరణ శాఖతోపాటు గోదావరి నదీ యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ) వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు. స్వయంగా తాను కేంద్రానికి లేఖలు రాసినట్టు ఈ సందర్భంగా మీడియాకు లేఖలు విడుదల చేశారు. బనకచర్ల ప్రతిపాదిత ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, నిర్మలా సీతారామన్, జలసంఘం చైర్మెన్‌కు లేఖలు రాసినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ విధానం స్పష్టంగా ఉందని అభిప్రాయ పడ్డారు. బీఆర్ఎస్ నిరాధార ఆరోపణలు ప్రచారం కోసం మాత్రమేనని చెప్పారు. బీఆర్ఎస్ సర్కారు తన హయాంలో జాగ్రత్తలు తీసుకుంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. బీఆర్ఎస్‌వి గాలి మాటలు తప్ప వాస్తవం లేదని అభిప్రాయ పడ్డారు. బనకచర్లను అడ్డుకునేందుకు ఎలాంటి పోరాటానికైనా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీ సర్కారుతో పొత్తు ఉందని లోకేశ్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. ఇది ప్రజాస్వామ దేశమనీ, పొత్తు ఉందని



అడ్డగోలుగా మాట్లాడరాదని హితవు పలికారు. పోలవరం-బనకచర్ల న్యాయసమ్మతం కాదనీ, అక్రమ ప్రాజెక్టు అని అభిప్రాయపడ్డారు. 650 పేజీలతో కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిందని తెలిపారు. ఆదివారం అధ్యయన కమిటీతో భేటీ అవుతానని చెప్పారు. ఈనెల 4న క్యాబినెట్‌లో చర్చించాల్సిన విషయాల పై చర్చిస్తామని చెప్పారు. తమకు అన్ని అంశాలపై స్పష్టత ఉందనీ, ఆమేరకే ముందుకుపోతామని వివరించారు.

## కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇండ్లు ఆగవు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఆగబోవని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన కనుగుణంగా ఇండ్ల నిర్మాణాలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన చాంబర్‌లో విలేకర్లతో ఆయన ఇష్టాగోష్టిలో మాట్లాడారు. ఇండ్ల నిర్మాణ నిధుల కోసం తాము కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడలేదని చెప్పారు. కేంద్రం అనేక నిబంధనలతో కొర్రీలు వేస్తున్నదని విమర్శించారు. ఒక్కొక్క ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.52 లక్షలు మాత్రమే కేంద్రం ఇస్తున్నదనీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.5 లక్షలు కేటాయించిందని తెలిపారు. కేంద్రం సూచించిన రీ సర్వే తుది దశలో ఉందని చెప్పారు. వాస్తవానికి లబ్దిదారుల ఎంపికలో కేంద్ర నిబంధనల కంటే రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలే పకడ్బందీగా ఉన్నాయని చెప్పారు. ఇండ్ల నిర్మాణ పనులు



ఆశించిన స్థాయిలో కొనసాగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్లాన్ ప్రకారం నిర్మించలేదని తెలిపారు. అవి ఇంకా అసంపూర్తిగా ఉన్నాయనీ, కనీస వసతులు కూడా కల్పించలేదని విమర్శించారు. వీటన్నింటికీ అవసరమైన మరమ్మతులు చేపట్టి లబ్దిదారు లకు కేటాయించబోతున్నామని మంత్రి తెలిపారు. భూభారతికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ప్రధానంగా సాదాబైనామాలకు సంబందించినవే ఉన్నాయని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దీనిపై హైకోర్టు తీర్పురాగానే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎంతో ఉపయోగం పుస్తకావిష్కరణలో మంత్రి పొంగులేటి

డిప్యూటీ తహసీల్దార్ డాక్టర్ పైళ్ల నవీన్‌రెడ్డి రచించిన 'తెలంగాణ చరిత్ర, ఉద్యమం, కళలు, సాహిత్యం' ఐదవ ఎడిషన్ పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. తన చాంబర్‌లో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయితను ఆయన అభినందించారు. మూస పద్దతిని వదిలి సరికొత్త ఆలోచనా విధానంతో ప్రస్తుత పోటీ పరీక్షలకనుగుణంగా పుస్తకాన్ని రచించడం అభినందనీయమన్నారు.

## బీఆర్ఎస్, టీడీపీపై డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణపై కుట్రలు చేయబోతున్నాయని ఆరోపించారు. ఏపీ మంత్రి లోకేష్‌ను కేటీఆర్ ఎందుకు సీక్రెట్‌గా కలిశారో తెలంగాణ సమాజానికి చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు కడుతుందని కేటీఆర్ బలంగా వాదిస్తున్నారు.. దీనిపై తమకు చాలా అనుమానాలు ఉన్నాయని అన్నారు. వృథా జలాల కోసమే బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తున్నామని నారా లోకేష్ అటున్నారు. అది కూడా కేటీఆర్‌తో రహస్య సమావేశం వార్త బయటకు వచ్చిన తర్వాతే అని అన్నారు. బీఆర్ఎస్ నేతలు తెలంగాణను ఏం చేద్దామనుకుంటున్నారో చెప్పాలని అడిగారు. బనకచర్లపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలోని పలు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వల్లే జలాలు వృథాగా పోతున్నాయని చెప్పారు. వరద జలాల్లో నదీ పరివాహక రాష్ట్రాలకు వాటా ఉంటుందని గుర్తుచేశారు. బనకచర్ల విషయంలో తమ స్టాండ్ ఏంటో కేంద్రానికి స్పష్టంగా చెప్పాం.. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి,




మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి బనకచర్లను ఆపారని అన్నారు.

## మంత్రి కొండా సురేఖపై కేసు నమోదు చేయండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖపై కేసు నమోదు చేయాలని నాంపల్లిలోని ప్రజాప్రతి నిధుల కోర్టు శనివారం ఆదేశించింది. గతంలో ఫోన్‌ట్యాపింగ్, డ్రగ్స్‌తో పాటు ప్రముఖ నటి సమంత విడాకుల కేసుకు సంబంధించి బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సురేఖపై కేసు నమోదు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కోర్టులో కేటీఆర్ మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం దావా వేసిన విషయం విదితమే. దీనికి సంబంధించి కేటీఆర్ తరఫు న్యాయవాదులు చేసిన వాదనలు, కొంత డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌లను పరిగణలోకి తీసుకున్న కోర్టు మంత్రిపై కేసు నమోదుకు ఆదేశించింది.

అది సాధారణమే..:మంత్రి సురేఖ

తప్పుడు వార్తలు రాసి ఆనంద పడటం సరికాదని మంత్రి కొండా సురేఖ హితవు పలికారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనపై నమోదు చేసిన పరువు నష్టం దావాపై రెండు రోజుల క్రితమే కాగ్నిజెన్స్ తీసుకుని ముందుకు వెళ్లాలని కోర్టు చెప్పిందని గుర్తు చేశారు. దీనికే కొందరు అత్యుత్సాహంతో వార్తలు రాస్తున్నారని తెలిపారు.

న్యాయవ్యవస్థ మీద తమకు గౌరవముందని పేర్కొన్నారు. ఏ కేసులో అయినా కోర్టు కాగ్నిజెన్స్ తీసుకోవాలని చెప్పడం సాధారణమని తెలిపారు. కోర్టులు, కేసులు తమకు కొత్తకాదని పేర్కొన్నారు.

## ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యంగా తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని రూపొందించినట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలు ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తుండగా.. భారత్ ఒక్క పసిడి పతకం సాధించలేని దుస్థితిలో ఉండటం ఎంతో బాధించింది. విశ్వ క్రీడల్లో భారత్ పతక వేట సులభతరం కావాలి, అందుకు తెలంగాణ క్రీడాకారులు ముందంలో నిలవాలనే సంకల్పంతో రాష్ట్రాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. స్పోర్ట్ కల్చర్ సృష్టించేందుకు, యువత క్రీడలపై ఫోకస్ పెట్టేందుకు ప్రభుత్వాలతో పాటు కార్పొరేట్ కంపెనీలు, క్రీడాకారుల సహకారం అవసరం. ఒలింపిక్స్‌లో పతక వేటకు తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ ఓ బంగారు దిక్సూచిగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి వేదికగా తొలి తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్పోర్ట్స్ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై%ో% క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, శాట్జ్ చైర్మెన్ కే. శివసేనా రెడ్డి, క్రీడాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, శాట్జ్ ఎండీ సోనీ బాలాదేవిలతో కలిసి తెలంగాణ నూతన క్రీడా విధానాన్ని ఆవిష్కరించారు. భారత మేటీ క్రీడాకారులు అనిల్ కుంబ్లే, అభినవ్ బింద్రా, గగన్ నారంగ్, పుల్లెల గోపీచంద్, అంజూ బాబి జార్జ్, అనూప్ యమా తదితరులు స్పోర్ట్స్ కాంక్లేవ్ చర్చాగోష్టిలో క్రీడాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డుకు వ్యాపారవేత్త సంజీరు గోయెంకా చైర్‌పర్సన్‌గా, సినీ నటుడు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు.

క్రీడా పోటీలకు హైదరాబాద్ వేదిక

తెలంగాణ స్పోర్ట్స్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ' హైదరాబాద్ అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదికగా నిలిచిన ఘన చరిత్ర కలిగి ఉ




ంది. నేషనల్ గేమ్స్, ప్రపంచ మిలటరీ గేమ్స్ సహా ఆఫ్రో ఆసియా క్రీడలకు నగరం వేదికైంది. క్రీడా స్టేడియం కారణంగానే గచ్చిబౌలి వేగంగా అభివృద్ధి చెందింది. గత పదేండ్లలో పాలకులు క్రీడలను పట్టించుకోలేదు. ఫలితంగా యువత, విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలుగా మారారు. డ్రగ్స్, గంజాయి ఊబిలో చిక్కుకుంటున్న యువతను సరైన దారిలో పెడుతున్నాం. యువతను మైదానాలకు రప్పించి.. క్రీడలను ఎంచుకుని కెరీర్‌లో ఎదిగేలా చేయాలని ప్రణాళికలు రచిస్తున్నాం. 2026 ఖేలో ఇండియా గేమ్స్ లేదా జాతీయ క్రీడలను హైదరాబాద్‌లో నిర్వహించాలని కేంద్ర క్రీడాశాఖ మంత్రిని కోరాం. 2036 ఒలింపిక్స్‌కు భారత్‌కు ఆతిథ్యం అందిస్తే.. రెండు క్రీడాంశాల పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరామని' అన్నారు.

క్రీడల్లో మనది ఘనమైన చరిత్రక్రీడల్లో హైదరాబాద్, తెలంగాణకు ఘనమైన చరిత్ర ఉంది. 1956 ఒలింపిక్స్ భారత ఫుట్‌బాల్ జట్టులో ఏకంగా 9 మంది క్రీడాకారులు హైదరాబాద్‌కు చెందిన వారే. మహ్మద్ అజహరుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్,

# బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు......

సారంగాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, అడెల్లి టెంపుల్ డైరెక్టర్ బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక.....



డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో బిజెపి నుండి కాంగ్రెస్లో చేరిన సారంగాపూర్ మండల నాయకులు

నిర్మల్ జిల్లా ఆగస్టు 2 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణ కేంద్రంలోని నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుని క్యాంపు కార్యాలయం లో సారంగాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త కాపు పోతారెడ్డి, అడేల్లి టెంపుల్ డైరెక్టర్ బట్టు భోజన్న, ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం కౌట్ల బి గ్రామానికి చెందిన దేవుళ్ళ పోశెట్టి బిజెపి పార్టీ నుంచి, కాంగ్రెస్ పార్టీలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కూచడి శ్రీహరి రావు, సమక్షంలో కాంగ్రెస్ కండువా వేసి ఆహ్వానించారు, బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నరు. రానున్న స్థానిక ఎన్నికల్లో సర్పంచులు ఎంపీటీసీలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, మార్కెట్ డైరెక్టర్ లు కొత్త కాపు పోత రెడ్డి, ముక్తార్, ముత్యం రెడ్డి,సూభాష్ రెడ్డి, సదా ప్రశాంత్ అడెల్లి టెంపుల్ డైరెక్టర్ బట్టు భోజన్న, సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, మాజీ మార్కెట్ చైర్మన్లు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి,తాజమాజీ సర్పంచ్ లు,తాజ మాజీ ఎంపీటీసీలు సారంగాపూర్ మండలనాయకులు,అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సోయం బాపూరావు



మాజీ ఎంపీ సోయం బాబురావు సన్మానిస్తున్న మాల సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైన సోయం బాపూరావు కలిసిన మాల సంఘం నాయకులు ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది అలాగే GO49 ని రద్దు చేయడం లో సోయం కృషి ఎంతో ఉందని, ఈ నిర్ణయం వల్ల ఎంతో లబ్ది చేకూరిందని కొనియాడటం జరిగింది.ఈ కార్యక్రమం లో మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్, అశోక్, లక్ష్మణ్, రాఘవేంద్ర, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన దొంతుల నిఖిలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి,



నిర్మల్ జిల్లా బైంసా ఆగస్టు2 అమృత్ తెలంగాణ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడిన దొంతుల నిఖిల ను కిమ్స్ ఆసుపత్రి లో పరామర్శించి వారి మేనమామ కనకయ్య ను మరియు డాక్టర్ రోహిత్ రెడ్డి,తో మాట్లాడి అమ్మాయి యొక్క ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నా .మాజీ ఎమ్మెల్య విట్టల్ రెడ్డి ఆయన మాట్లాడుతూ అన్ని విధాలుగా అండగా ఉంటానని త్వరగా కోలుకోవడానికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్, AMC మాజీ చైర్మన్ సంతోష్, కందురు శ్రీను, కందురు నరేష్ మాజీసర్పంచ్ విజయ్, ఉన్నారు.

# నార్నూర్ బ్లాక్ కు జాతీయస్థాయిలో స్వర్ణ పతకం.

గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నీతి అయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాక్ నార్నూర్ లో శనివారం హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ను జిల్లా కలెక్టర్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ , తదితరులు పాల్గొన్నారు. నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషన్ బ్లాకులలో నార్నూర్ మొదటి స్థానంలో నిలిచి ఏకైక స్వర్ణ పథకాన్ని గెలిచింది . ఆరోగ్య, పోషణ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర ఆరు సూచికలలో మెరుగైన పనితీరును ప్రదర్శించినందుకే ఈ పురస్కారం లభించింది.

# ఖానాపూర్ లో జరుగనున్న జనహిత పాదయాత్రను విజయవంతం చేయండి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాజకీయ వ్యవహారాల ఇన్చార్జ్ ,ఏఐసీసీ కార్యదర్శి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర 03-08-2025 తేదీన మధ్యాహ్నం 3.30 గంటలకు ఖానాపూర్ నియోజకవర్గం, ఖానాపూర్ మండలంలోని బాదన్ కుర్తి నుండి ప్రారంభం అవుతుంది. కావున ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ , కిసాన్ కాంగ్రెస్ ,INTUC, NSUI, బ్లాక్ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయగలరని కోరుతున్నాను..

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి.....



హైదరాబాద్ ఆగస్టు 2 అమృత్ తెలంగాణ మన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ని కలిసిన ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి, అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని మినిస్టర్ క్వావాటర్స్ లో మన తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ముధోల్ నియోజకవర్గం లో నిర్మించబడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గురించి మంత్రికి వివరించిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్లు లక్ష్యానికి మించి ఇచ్చినందుకు అదేవిధంగా ఇండ్లు లేని నిరుపేదలు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని ఇంట్లో లేనిప్రతిపేదవాడికి ఇండ్లు ఇచ్చే విధంగా చూడాలని మంత్రికి తెలపడం జరిగింది ఆయన వెంట ముధోల్ నియోజకవర్గం నాయకులు ఉన్నారు

# రేపటి మంత్రుల పర్యటన అడ్డుకుంటాం..

కరీంనగర్ అమృత్ తెలంగాణ: ఉత్తర తెలంగాణను ఎడారి ప్రదేశంగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకొని కరీంనగర్ పర్యటనకు వస్తుందని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మండిపడ్డారు. శనివారం కరీంనగర్ పట్టణంలోని ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చొప్పదండి నియోజకవర్గ రైతులు సాగునీటి కొరతతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. “రైతులు హరిగోస పడుతున్నారు. పంట పొలాలు ఎండిపోతున్నా, లక్షల క్యూసెక్కుల గోదావరి వరదనీరు సముద్రంలో కలుస్తోంది. అయినా ప్రభుత్వం నీటిని ఎత్తిపోకుండా రైతులను నిర్లక్ష్యం చేస్తోంది” అని ఆరోపించారు. నీటిని విడుదల చేసిన తర్వాత మాత్రమే మంత్రులు పర్యటనలు చేయాలని, లేదంటే రైతులతో కలిసి పర్యటనలు అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం రైతులు బిందెల ద్వారా ట్యాంకర్ల ద్వారా పొలాలకు నీరు పారిస్తుంటే, ప్రభుత్వం మాత్రం కళ్లు మూసుకుని చూస్తోందని విమర్శించారు.

# బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపు రావు, కుటుంబాన్ని పరామర్శించిన నిర్మల్ జిల్లా మాజీ జడ్పీటీసీల ఫోరమ్ అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి



మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు ను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి



మృతిచెందిన రాథోడ్ నర్సింగ్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన పత్తిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,

ఆదిలాబాద్ జిల్లా భోథ్ ఆగస్టు 2 అమృత్ తెలంగాణ శనివారం రోజున ఆదిలాబాద్ జిల్లా లోని, ఆదిలాబాద్ పట్టణంలో టీచర్ కాలనీ లో బోథ్ మాజి ఏమ్మెల్యే రాథోడ్ బాపు రావు, తమ్ముడు క్రీ”శే” రాథోడ్ నర్సింగ్ నాయక్, నిన్న శుక్రవారం రోజున మృతి చెందిన. విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా మాజీ జడ్పీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు, సారంగాపూర్ మండల మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ లో మాజీ ఏమ్మెల్యే ను పరామర్శించి శ్రద్ధాంజలి గటించారు.పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి వెంట భోజన్న, మహేందర్, సవర్గం తాజమాజీ సర్పంచ్ మహేందర్, నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ ఉన్నారు.

# కొత్త నాటకానికి తెరలేపిన కాంగ్రెస్

## ముస్లిం ల కోసమే కాంగ్రెస్ తాపత్రయం ఎమ్మెల్యే పాయల్ శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బీసీ లందరూ తిరగబడుతున్నారని గమనించిన కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ధ్వజమెత్తారు. శనివారంహైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు... ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ని కట్టబెట్టడానికి బీసీ రిజర్వేషనాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో 4 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోనే హైదరాబాదులో ముస్లిం కార్పొరేటర్ ల సంఖ్య పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ముస్లింలు లేనటువంటి 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్నాడు ఎంబీసీ పేరుతో బీసీలను మోసగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఈనాడు కాంగ్రెస్ రిజర్వేషన్ల పేరుతో బీసీలను మరో మారు మోసగిస్తుందన్నారు. బీసీలపై ప్రేమ ఉంటే మంత్రివర్గంలో బీసీ మంత్రి వర్గం శాతాన్ని ఎందుకు భర్తీ చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసేంతవరకు బిజెపి కాంగ్రెస్ ని వెంటాడుతూనే ఉంటుందన్నారు...

# వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమం





అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ పెంబి మండలంలోని బావాపూర్, సింగపూర్, రాజుర గ్రామాల్లో బ్యాంకు అధికారులు శనివారం రైతులకు వ్యవసాయ సంబంధిత పథకాలపై అవగాహన కలిగేలా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించి పంట రుణాలకు సంబంధించి వివరాలన్నింటిని రైతులకు అర్థమయ్యేలా వివరించారు. ఖానాపూర్, పెంబి పరిసర ప్రాంతాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడేలా కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి సహకారం అందిస్తామని లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ తెలిపారు ఈ కార్యక్రమాలలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజరు నరసింహారెడ్డి, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో కాంగ్రెస్ - బిఆర్ఎస్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు యూరియా కోసం రైతులు నాన అవస్థలు పడుతున్నారూ. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్.

ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి అబద్ధం ప్రచారం చేయవద్దు దమ్ముంటే చర్చకు రావాలని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణరావు సవాల్.






కోరుట్ల అమృత్ తెలంగాణ ఆగస్టు 02 జగిత్యాల జిల్లా కోరుట్లలో యూరియా కోసం యుద్ధ నడుస్తోంది, కాంగ్రెసు, బిఆర్ఎస్ మధ్య సవాళ్లు,ప్రతి సవాళ్ల యుద్ధం నడుస్తుంది,రైతులు ఎరువుల కోసం నాన్న ఆగచాట్లు పడాల్సి వస్తుందని గత మా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకున్నామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నుండి రైతులు ఎరువుల కోసం ప్రొద్దుటూరు నుండి సాయంత్రం వరకు ఎదురుచూడాల్సి వస్తుందని ఒకరికి ఒక యూరియా మాత్రమే ఇస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని ఈ నెల 30న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఒక కార్యక్రమంలో చెప్పడం జరిగింది, దీనికి కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి అబద్ధం ప్రచారం చేయొద్దని యురియా ఎంత వచ్చింది ఎంత సప్లై చేసేది అధికార లెక్కలతో పాటు తేలుస్తామని దమ్ముంటే చర్చకు రావాలని, కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదికలో ఉదయం 11:00 చర్చకు రావాలని నేను సిద్ధమని సవాల్ విసరడం జరిగింది, దీనికి టిఆర్ఎస్ నాయకులు స్పందిస్తూ ఒక మామూలు వ్యక్తి సవాల్ విసిరితే ఒక ఎమ్మెల్యే రావడం ఏంటి..? దానికి సామాన్య కార్యకర్తలం చాలని చర్చకు వస్తామని కోరుట్ల నియోజకవర్గ అన్ని మండలాల నుంచి టిఆర్ఎస్ నాయకులు రావడంతో కాంగ్రెస్ నాయకులకు, టిఆర్ఎస్ నాయకులకు మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడడం జరిగింది, పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని వాతావరణాన్ని సద్దుమణిగించారు.

# పెంబి బ్లాక్‌కు జాతీయస్థాయిలో కాంస్య పతకం.

## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





గవర్నర్ చేతిలో మీదుగా అవార్డు తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : నీతి అయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాకులలో కీలకంగా నిలిచిన నిర్మల్ జిల్లా పెంబి బ్లాక్‌కు కాంస్య పతకం లభించింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషన్ బ్లాకులలో పెంబి బ్లాక్ నాల్గవ స్థానంలో నిలిచింది. ఆరోగ్య, పోషణ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర ఆరు సూచికలలో మెరుగైన పనితీరును ప్రదర్శించినందుకే ఈ పురస్కారం లభించిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, పెంబి బ్లాక్‌కు జాతీయస్థాయిలో నాల్గవ ర్యాంకు రావడం గర్వకారణం. ఇది సమిష్టి కృషికి నిదర్శనం. ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్‌గా మారిన పెంబి మనందరికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సంపూర్ణత అభియాన్ లో భాగంగా గర్భిణీ స్త్రీల నమోదు, డయాబెటిస్ స్క్రీనింగ్, సప్లిమెంటరీ పోషకాహారం అందజేతలో వందశాతం పనితీరు, భూ హెల్త్ కార్డుల జారీలో 70 శాతం, మహిళా సంఘాల రుణాల పంపిణీలో 94 శాతం పురోగతిని పెంబి బ్లాక్ సాధించిందని కలెక్టర్ వివరించారు.

# అందుబాటులో ఉండని పశువుల డాక్టర్.......

## వింత వ్యాధితో పశువులు మరణిస్తున్న పట్టించుకోని వైద్యుడు.....

### ఎన్నిసార్లు చేరవాణి ద్వారా వైద్యుడ్ని సంప్రదించిన అటువంటి కన్నెత్తి చూడని వైనం....

### తన సిబ్బందితో తెలిసి తెలియని వైద్యం మృత్యువాత పడుతున్న పశువులు......

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఆగస్టు 2 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని పశువుల డాక్టర్ అందుబాటులో ఉండకపోవడంతో ఇబ్బందులు పడుతున్న రైతులు పశువుల డాక్టర్ కనీసం గ్రామాల్లో పశువులకు ఏదైనా వ్యాధులు వచ్చినయ్ అంటే వెంటనే వెళ్లి చూడాల్సిన బాధ్యత ఉంటుంది పశువులకు వ్యాక్సినేషన్ చేయాల్సిన అవసరం ఉంటుంది కానీ పశువుల డాక్టర్ మాత్రం గ్రామాల్లోకి వెళ్లకుండా తన సిబ్బంది చేత వైద్య సేవలు కొనసాగిస్తున్నాడు వారు తెలిసి తెలియని వైద్యంతో పశువులకు వైద్యం చేయాల్సిన దుస్థితి వచ్చింది నర్సాపూర్ మండలంలోని బామ్మ బి గ్రామంలో వింత వ్యాధితో పోశెట్టి అనే రైతుకు చెందిన పశువులు గ్రామంలో ఇతర రైతుల కు చెందిన పశువులు మరణిస్తున్నాయి పశువుల వైద్యుడికి గ్రామస్తులు ఎన్నిసార్లు చరవాణి ద్వారా





మొరపెట్టుకున్న గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదని పశువులకు వైద్యం అందించి వాటిని రక్షించాల్సిన వైద్యుడు కనిపించకుండా పోవడంతో పశువులకు సరైన వైద్యం అందుతుందో లేదో అని ఇంకా ఎన్ని పశువుల మరణాలను చూడాల్సి వస్తుందోనని పశువులు ఉన్న రైతులు ఆందోళనతో దిక్కుతోచని స్థితిలో ఎవరికి చెప్పిన ఫలితం లేకపోవడంతో అమృత్ తెలంగాణతో వారి బాధను వివరించారు ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు మెరుగైన వైద్య సేవలు అందించి మా పశువులను కాపాడాలని భామిని బి గ్రామస్తులు మండల ప్రజలు కోరుతున్నారు

# ఒక్క కెమెరా - వంద మంది పోలీసులతో సమానం

## నేర నిరోధంలో నయా శక్తి - సీసీ కెమెరాలు

## జిల్లాలోని ప్రజలందరూ మిషన్ గాంజా గస్తీ లో భాగస్వామ్యం అవ్వాలి

## నిర్మల్ పట్టణం లోని శ్రీనగర్ కాలనీ లో 30 సీసీ కెమెరాల ఏర్పాటులో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఈరోజు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై, 30 సీసీ కెమెరాలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం హనుమాన్ మందిరం దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.


ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..

"సీసీ కెమెరాలు నేరాల నివారణకు ప్రధాన ఆయుధం. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. ప్రతి వీధి, ప్రతి మూలలో నిఘా పెంచేందుకు వీటి పాత్ర కీలకం. జిల్లాలో ఇప్పటికే ప్రజల సహకారంతో 10,000 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, ఇవన్నీ జియోట్యాగింగ్ ద్వారా కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించాం." పట్టణం లోని ప్రధాన ప్రాంతాల పై సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్ఠం చేస్తాము. ఇప్పటికే పట్టణం లోని బస్టాండుల్లో,ఆలయాల వద్ద, మసీదుల వద్ద, మార్కెట్ ల వద్ద, ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో మరియు ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల నిఘా విస్తృతం చేశాము. భవిష్యత్తు లో కూడా ఇంకా సీసీ కెమెరాల నిఘాను కట్టుదిట్టం చేస్తాము అని తెలిపారు. ఈ మధ్యనే మీ అందరికీ తెలుసు జ్యూవెలరీ దొంగతనం మరియు షట్టర్ లిఫ్టింగ్ కేసు చేదన లో కెమెరాలు చాలా కీలక పాత్రను పోషించాయి,వీటి ద్వారా దొంగలను చాలా తొందరగా పట్టుకొని నేరస్థులకు శిక్ష పడేలా చేశాము, భవిష్యత్తులో ఎవరైనా దొంగతనం చేయాలన్న వాళ్ళకి సిసి కెమెరాల వల్ల దొరికిపోతాము అనే భయం కలగాలి.ప్రజల భాగస్వామ్యంతో జరిగే ఈ ప్రయత్నం పోలీసు-ప్రజల మధ్య నమ్మకాన్ని బలపరచే దిశగా ముందడుగు" అని అన్నారు. దీంతో పాటు జిల్లాలో మిషన్ గాంజా గస్తీ కార్యక్రమంలో భాగంగా కాలనీలో మీ చుట్టూ పక్కన ఎవరైనా, ముఖ్యంగా యువత గంజాయి గాని, తెల్లకల్లు కి బానిస అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం శ్రీనగర్ కాలనీవాసులకు అభినందనలు తెలుపుతూ ఒకేసారి 30 కెమెరాలు ప్రారంభించడం చాలా గొప్పదనం అని వర్ణించారు.ఇదే స్ఫూర్తి తో భవిష్యత్తులో మరిన్ని కాలనీలు ఈ నమూనాను అనుసరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కొంత మంది శ్రీనగర్ కాలని వాసులు మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్పీ గారు చేసే కార్యక్రమాలను ప్రస్తావించారు, రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా లేనటువంటి కొత్త కార్యక్రమాలయిన పోలీస్ అక్క, నారిశక్తి, శివంగి మహిళ9 బృందం,మిషన్ గాంజా గస్తీ కార్యక్రమాలు చాలా అద్భుతంగా ఉన్నాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా జి జానకి షర్మిల ఐపిఎస్ తో పాటు పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు సంజీవ్, సందీప్, అజయ్, మహిళ ఎస్ఐ శ్రావణి, ఇంకా ఇతర పోలీసు సిబ్బంది,కాలని అధ్యక్షులు భాను చందర్, ఇంకా పెద్ద ఎత్తులో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీం కోర్ట్ తీర్పును శాస్త్రీయబద్ధంగా అమలు చేయాలి.....

## అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, డిమాండ్..



కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న మాల మహానాడు నాయకులు



మాలలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడుతున్న మాల మానాడు నిర్మల్ జిల్లా కమిటీ అధ్యక్షులు బత్తుల రంజిత్

నిర్మల్ జిల్లా ఆగస్టు 2 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం మాల మహానాడు నిర్మల్ జిల్లా కమిటీ కన్వీనర్ బత్తుల రంజిత్, ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ అంశం పైన సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పును శాస్త్రీయ బద్ధంగా అమలు చేయకుండా చేసిన వర్గీకరణలో మాలలు నష్టపోతున్నారని అలాగే మాల, మాల అనుబంధ కులాలకు రోస్టర్ పాయింట్ 22 నీ కేటాయించడాన్ని నిరసిస్తూ నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సూపర్డెంట్ మోతి రామ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది .

ఈ కార్యక్రమలో బత్తుల రంజిత్ మాట్లాడుతూ తెలంగాణ లోని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంని కొన్ని డిమాండ్స్ చేయడం జరిగింది

1.ఎస్సీ వర్గీకరణ ద్వారా చేసిన మూడు గ్రూపులలో మూడవ గ్రూపు రోస్టర్ పాయింట్ వలన తీవ్ర నష్టం జరుగుతుంది వెంటనే ఈ రోస్టర్ పాయింట్స్ ను సరి చేయాలి.

2.ఎస్సీ వర్గీకరణ జీవో రాకముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్ ఉద్యోగ నోటిఫికేషన్ సంక్షేమ పథకాలలో లో వర్గీకరణ చేయరాదు.

3.ఎస్సీల పెరిగిన జనాభా ప్రాతిపదికన 20% శాతం రిజర్వేషన్లు పెంచాలి.

4.మాల సంక్షేమ భవన నిర్మాణానికి ఐదు ఎకరాల భూమి 10 కోట్ల రూపాయలు. ఇవ్వాలి.

5. హైదరాబాదులో లోయర్ ట్యాంక్ బండ్ క్రింద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని పునరుద్ధరించాలి

6.TGEAPCET, NEET, OU పీహెచ్డీ అడ్మిషన్స్ లో ఎస్సి వర్గీకరణ అమలు చేయకూడదని అలాగే ఇంజనీరింగ్ సీట్లలో పాత పద్ధతి ప్రకారం సీట్ల కేటాయింపు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం.

7. మాల మాల కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, అని ప్రభుత్వని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు సేపూరి సిద్ధార్థ, ఆకుల రమేష్, మాడస్తు భూమేష్, పులి అశోక్, నిమ్మ ఆనంద్, బీరవెల్లి మాజీ సర్పంచ్ ఎల్లన్న, మురళి, గంగాధర్, అనిల్, లక్ష్మణ్, కిరణ్, భోజన్న, గంగాధర్, గంగన్న, రమేష్, రాజేందర్, శ్రీనివాస్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డిఎంహెచ్ఓ కు సన్మానం



ముధోల్ :అమృత్ తెలంగాణ: భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ గడపాలే ఆకాశ్ ను శనివారం ముధోల్ గ్రామస్తులు శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మతిన్, బీసీ సంఘం మాజీ అధ్యక్షులు గుంజలోల్ల నారాయణ, మాజీ కోశాధికారి మేత్రి సాయినాథ్, అంబులెన్స్ డ్రైవర్ గడ్డం సుభాష్, స్థానికులు లక్ష్మన్న, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వాల్సిందే..



జన్నారం : అమృత్ తెలంగాణ: కవ్వాల్ టైగర్ జోన్ పేరిట జన్నారం మండల కేంద్రానికి వచ్చే భారీ వాహనాల రాకపోకలపై అటవీశాఖ అధికారులు నిషేధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని, భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వాలని జన్నారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జాడి గంగాధర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరావాదిక దీక్ష చేస్తున్న వారికి మద్దతు పలికారు. వాహనాలు అనుమతించాలని కోరారు

# బాసర క్యాంపస్‌లో అడీషనల్ చీఫ్ వార్డెన్ ల నియామకం..




ముధోల్ :అమృత్ తెలంగాణ: ఆర్జీయూకేటీ బాసర క్యాంపస్‌లో విద్యార్థినులకు మరింత మెరుగైన పర్యవేక్షణ, భద్రత, శ్రేయస్సు కల్పించేందుకు అడిషనల్ మహిళా చీఫ్ వార్డెన్ ల ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ ఆదేశాల మేరకు నియమించినట్లు ఆర్జీయూకేటి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ మురళిదర్శన్ శనివారం ఒక్క ప్రకటనలో తెలిపారు. పియుసి గర్ల్స్ విభాగానికి డాక్టర్ సుజాత, ఇంజనీరింగ్ గర్ల్స్ విభాగానికి శ్రీవిద్య లను అడిషనల్ మహిళా చీఫ్ వార్డెన్లుగా నియమించమని పేర్కొన్నారు. ఈ నియామకాల ద్వారా విద్యార్థినుల పర్యవేక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, వార్డెన్ల సహకారంతో హాస్టళ్ల నిర్వహణలోనాణ్యతను పెంపొందించేలాచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# పీఎం వీడియో కాన్ఫరెన్స్ వీక్షించిన రైతులు..

జన్నారం :అమృత్ తెలంగాణ: మోడీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ను జన్నారం మండలంలోని పలు గ్రామాల రైతులు వీక్షించారు. రైతుల ప్రయోజనం కోసం కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం నిధులు విడుదల సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని పొన్కల్ రైతు వేదికలో వ్యవసాయ అధికారులు, రైతులు ప్రసంగాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం లక్ష్మినారాయణ, ఏడీఏ అనిత, ఏవో సంగీత, ఏఈవోలు, అక్రమ్, త్రి సంధ్య దివ్య వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కోటి పార్థివ లింగార్చన మహోత్సవం..



జన్నారం :అమృత్ తెలంగాణ: జన్నారం పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున కన్వీనర్ ద్యావరశెట్టి రజిత మహిళా బృందం సహకారముతో మండల కేంద్రంలోని జక్కు లచ్చవ్వ బుచ్చయ్య ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కోటి పార్థివ లింగార్చన మహోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప దీప నైవేద్యములతో పూజలు చేశారు. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ కరకమలములచే పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని , కోటిలో 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నదని మరియు ఆసక్తి గల మహిళలు 9948332032 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మ తెలిపినారు.

కోటి పార్థివలింగార్చన నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మీ సౌభాగ్యవతి ద్యావరశెట్టి రజిత మాట్లాడుతూ శ్రావణమాసం శివార్చన పార్థివలింగార్చన మిక్కిలి గొప్పదని దాని ప్రాశస్త్యం గురించి వివరిస్తూ.. సుమారు 80 ఆర్య వైశ్య కుటుంబాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని చెప్పినారు.

బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు జక్కు భూమేష్,గోపాల కృష్ణ,మల్యాల కిరణ్, ద్యావరశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల విపత్తు నివారణపై న్యాయ అవగాహన సదస్సు..



ముధోల్ :అమృత్ తెలంగాణ: ఆర్జీయూకేటీ బాసరలో జిల్లా న్యాయ సేవా సంస్థ, నిర్మల్ సమన్వయంతో "ర్యాగింగ్ నివారణ, మాదకద్రవ్యాల విపత్తు నివారణ" పై న్యాయ అవగాహన కార్యక్రమాన్ని శనివారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక, వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, భైంసా మేజిస్ట్రేట్ శ్రీ దేవేంద్ర బాబు, ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్షన్ , భైంసా ఏఎస్పీ అవినాష్ లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ "మా విశ్వవిద్యాలయం డ్రగ్స్, ర్యాగింగ్‌కు పూర్తి వ్యతిరేకంగాఉంటుందన్నారు. క్యాంపస్‌ను ర్యాగింగ్, మాదకద్రవ్య రహితంగా ఉంచడమే మా లక్ష్యం" అని చెప్పారు. సమాజంలో డ్రగ్స్ బారినపడి ఎంతోమంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. జీవితంలో దేన్నైనా ఆడవచ్చు కానీ జీవితంతో ఆడుకోవద్దు అనే సూత్రాన్ని పాటించాలనిసూచించారు. ముఖ్యఅతిథి గా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి మాట్లాడుతూ.. ర్యాగింగ్ అంటే ఏమిటి? దాని ప్రభావాలు ఎలా ఉంటాయి? అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ర్యాగింగ్ ,డ్రగ్స్ వలన జరిగే దుష్పరిణామాలు, ప్రభావాలనువిశ్లేషించారు. ర్యాగింగ్‌పైఫిర్యాదు వచ్చినట్లయితేకఠినంగా శిక్షలు విధించబడతాయని స్పష్టం చేశారు. డ్రగ్స్ చరిత్రను వివరిస్తూ,1832–44లో చైనా–బ్రిటన్ మధ్య జరిగిన డ్రగ్ యుద్ధాలను ప్రస్తావిస్తూ, డ్రగ్స్ తీసుకోవడం, అమ్మడం, పంపిణీ చేయడం ఎంత ప్రమాదకరమని అన్నారు. ప్రత్యేక అతిథి సీనియర్ సివిల్ జడ్జి రాధిక మాట్లాడుతూ.. "న్యాయ వ్యవస్థను పేదలకు మరింత సమర్థంగా అందించేందుకు న్యాయ సేవా సంస్థ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఎస్సి, ఎస్టిలు, మహిళలకు న్యాయ పరంగా ఎక్కువగా ఉపయోగపడుతున్నాం" అన్నారు.

న్యాయ పారా వాలంటీర్ల అవసరం ఉన్నందున ఆర్జీయూకేటీ విద్యార్థులు ముందుకొస్తే అవకాశం ఉంటుంది అని తెలిపారు. నిర్మల్ జిల్లాలో 400మంది లీగల్ పారా వాలంటీర్లు పనిచేస్తున్నారని, తెలిపారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్ ఫోరంను పారా వాలంటీర్లుగా ఎంపిక చేశామని వివరించారు. ర్యాగింగ్ విషయంలో మాట్లాడుతూ, 1996లో తమిళనాడులో ఎంబిబిఎస్ విద్యార్థి ఒకరిని సీనియర్‌లు ర్యాగ్ చేయడం వల్ల మృతి చెందిన ఘటన అనంతరం, 1997లో తమిళనాడు ప్రభుత్వం ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు.

ర్యాగింగ్ చిన్న ఘటన నుంచి పెద్ద ప్రమాదంగా మారే అవకాశముండడంతో, ఒక్కసారి కూడా ఉపేక్షించకూడదని, ర్యాగింగ్‌కి సంబంధించి ఫిర్యాదులు తప్పనిసరిగా కమిటీకి ఇవ్వాలని, దర్యాప్తు నివేదికను సంస్థాధిపతికి సమర్పించాలని చెప్పారు. ఆనంతరం కార్యక్రమం చివరలో ఓపెన్ ఫోరం నిర్వహించారు .ఇందులో విద్యార్థులు తమ సందేహాలనువ్యక్తీకరించారు.

ప్రదర్శనలుగా సినాప్సిన్‌లు,వీడియోలు, డాక్యుమెంట్లు విద్యార్థులుతిలకించారు.అలాగే ఆర్జీయూకేటి లో బాలికల వసతి గృహాన్ని పరిశీలించి వసతుల కల్పన, సంక్షేమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత విద్యార్థుల భోజనశాలను పరిశీలించి, వారితో కలిసి న్యాయమూర్తులు భోజనం చేశారు. ఈకార్యక్రమంలో నిర్మల్ కోర్ట్ సూపర్డెంట్ పురుషోత్తం రావు, ముధోల్ సీఐ మల్లేష్, బాసర ఎస్ఐ శ్రీనివాస్, డీన్లు శ్ నాగరాజు, డాక్టర్ విట్టల్, చంద్రశేఖర్ , అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి..



తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జ్ రాధిక జాషువా అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో శనివారం ఆదివాసి హక్కుల దినోత్సవ సందర్భంగా న్యాయ సేవ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు న్యాయ సేవపై పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చట్టంలో ఉన్న ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. న్యాయ సేవపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయ సేవలో రక్షణ కల్పించేందుకు ఎన్నో సెక్షన్లు ఉన్నాయన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే శిక్షింపబడతారు. తప్పు చేయని వారికి న్యాయ సేవ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ నెంబర్ చింతజి భాస్కర్, ఆడెపు వేణు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ టి పరశురాములు, మల్లేష్ యాదవ్, సీనియర్ న్యాయవాది కుంట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ముర్రుపాలు.. వ్యాధి నిరోధక టీకాతో సమానం



దుబ్బాక :అమృత్ తెలంగాణ: అప్పుడే పుట్టిన శిశువులకు ముర్రుపాలు పట్టించాలని, అది మొట్టమొదటి 'వ్యాధి నిరోధక టీకా' గా పనిచేస్తుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎన్. చంద్రకళ అన్నారు. శిశువులకు తల్లిపాలే శ్రేయస్కరమని డబ్బా పాలు పట్టవద్దని, బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఎన్నో విటమిన్లు, పోషకాలు తల్లిపాలలోనే ఉంటాయని స్పష్టం చేశారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ - 2, మున్సిపల్ పరిధిచేర్వాపూర్ లోని అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించిన తల్లిపాలవారోత్సవాల్లో ఏఎన్ఎంలు పుష్ప, బాలనర్సవ్వ తో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లులు అపోహలు వీడి తమ బిడ్డలకు తల్లిపాలనే త్రాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లుసుజాత, శిరీష, ఆశాలు, బాలింతలు,కిషోర బాలికలు పాల్గొన్నారు.

# అలుగునూరు అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం




కరీంనగర్ :అమృత్ తెలంగాణ: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అలుగునూరు ప్రాంత అభివృద్ధికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం రోజున కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన అలుగునూరు చౌరస్తా సహా పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా శిథిలమైన డ్రైనేజీలు, సీసీ రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే వాటి మరమ్మత్తులు, అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అలుగునూరు జంక్షన్‌ను కరీంనగర్ నగరానికి ముఖద్వారంగా సుందరీకరించాలని కమిషనర్‌ను కోరారు. అలాగే సదాశివపల్లి జంక్షన్ అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అలుగునూరు పరిధిలోని పలు కాలనీల్లో శిథిలమైన డ్రైనేజీల మరమ్మత్తులతో పాటు, కొన్ని చోట్ల కొత్త సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, "అలుగునూరు జంక్షన్ సుందరీకరణకు రూ. 4 కోట్లతో ప్రణాళిక సిద్ధమయ్యి, ప్రపోజల్స్ ప్రభుత్వానికి పంపించాం. అలాగే సదాశివపల్లి జంక్షన్ అభివృద్ధికి రూ. 2.50 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు" తెలిపారు. డ్రైనేజీ, రోడ్ల సమస్యల పరిష్కారానికి ఇంజనీరింగ్ అధికారులు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత కాలనీల్లో అభివృద్ధి పనులు తక్షణం ప్రారంభించాలని కమిషనర్ ఆదేశించారు.

# హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

# నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!




కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలెప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రధమార్ధం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితియార్ధం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వయంగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్ధం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

# నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు



ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.



మేఘా హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com